01 page 27_01 page 27.qxd 26-04-2026 PM 10:47 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
27 ఏప్రిల్ 2026 సోమవారం పేజీలు 4

# భక్తుల రద్దీతో.. శ్రీశైల క్షేత్రం





**శ్రీశైలం ప్రాజెక్టు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
అష్టధశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో కిక్కిరిసి పోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునా న్నరు. ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాస రావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

# ర్యాగింగ్‌కు..రక్షణ..!




- ఫిర్యాదారుడు పై కేసు పెడతామని బెదిరింపు
- ర్యాగింగ్ లేదు కానీ సస్పెన్షన్లు
- కర్నూలు మెడికల్ కాలేజీలో తిష్ట వేసిన ర్యాగింగ్ భూతం
- ప్రతి ఏటా ఇదే పరిస్థితి

• వివరాలు 2లో

**ర్యాగింగ్ భూతాన్ని అంతం చేయాల్సిన అధికారులు.. రక్షణ ఇచ్చి కాపాడుతున్నారు.. అలాంటిదేం లేదని సమర్ధించుకుంటున్నారు.. ఫిర్యాదు మేరకు ర్యాగింగ్ విషయాలపై విచారణ చేయకపోగా.. ఫిర్యాదు చేసిన విద్యార్థి పై పోలీసు కేసు నమోదు చేస్తామని, పరీక్షలు రాయినివ్వమని బెదిరించారు... మొత్తానికి ర్యాగింగ్ జరగలేదని అంటూనే.. విద్యార్థులపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇప్పుడే కాదు గతంలో వినాయక చవితి సమయంలో ర్యాగింగ్ జరిగింది అప్పుడు కాదన్నారు. అంతకుముందు సంవత్సరం ఫ్రెషర్స్ సమయంలో ర్యాగింగ్ పై ఫిర్యాదు చేశారు.. అప్పుడు లేదన్నారు.. అంతకుముందు గర్ల్స్ హాస్టల్ లో ర్యాగింగ్ అన్నారు.. మళ్ళీ లేదన్నారు. ఇలా కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ భూతం తరచుగా జడలు విప్పుతోనే ఉంది. కానీ అధికారులు దాన్ని అంతం చేయకుండా ర్యాగింగ్ లేదని చెబుతూనే రక్షిస్తున్నారు.**




**కర్నూలు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ జరిగిందని అక్కడి విద్యార్థి నేషనల్ మెడికల్ కౌన్సిల్ కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఆ విషయంపై ఎన్ ఎంసీ నుంచి వచ్చిన సూచనలు, ఆదేశాల మేరకు అధికారులు వెంటనే కదిలారు. ర్యాగింగ్ భూతాన్ని అంతం చేయడానికి కాదు, రాగింగ్ లేదని చెప్పడానికి మాత్రమే స్పందించారు. ఇక్కడ ఫిర్యాదు చేసిన బాధితులు తన పేరు చెబితే తనను అధ్యాపకులు, ఇతరులు ఇబ్బంది పెడతారనే భయంతో తన వివరాలు వెల్లడించకుండా ఫిర్యాదు చేశాడు. మెడికల్ కళాశాల అధ్యాపకులు ఆ మెయిల్ పంపించిన...

# పెన్షన్.. టెన్షన్.. పరేషాన్..?





- కూతురు నంటూ ఒంటరి మహిళ పెన్షన్ కాజేయడానికి చూసిన ఉద్యోగులు ..
- పెన్షన్ కోసం నేడో,రేపో తెదేపా జిల్లా అధ్యక్షులు లేదా జిల్లా కలెక్టర్ ను కలవనున్న బాధితురాలు ..!
- విషయం బయటకు పొక్కేసరికి ఒకటో తారీకు రెండు నెలల పెన్షన్ అందిస్తానని ఉన్నతాధికారితో సంప్రదింపులు..?

2లో

**కూటమి ప్రభుత్వం వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు, ఆరోగ్యసమస్యల్లో ఉన్న వారికి సామాజిక పెన్షన్ల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు విప్లవాత్మకంగా , ప్రతిష్టాత్మకంగా తానే ప్రతినెల నేరుగా వెళ్ళి పెన్షన్ లను అందిస్తుంటే ,కింది స్థాయిలో కొందరు ఉద్యోగులు చేతివాటానికి ముసలి వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలలు నెలలు పెన్షన్ కోసం ,టెన్షన్ పడుతూ ,పరేషానుతో పడిగాపులు కాస్తున్నారు . పెన్షన్ న్యాయం కోసం నేడో,రేపో తెదేపా జిల్లా అధ్యక్షులు లేదా జిల్లా కలెక్టర్ ను కలవనున్న బాధితురాలు ..వివరాల్లోకి వెళితే**

**ఆదోని ఏప్రిల్ 26, ప్రభాతవార్త ప్రతినిధి ;**
ఆదోని పట్టణంలోనీ ఓ వార్డులో గత కొన్నేళ్లుగా ఒంటరి మహిళ పెన్షన్ ఐడి 113804720 తో వడ్డేమాన్ తాయమ్మ సామాజిక పెన్షన్ తీసు కుంటున్నారు. ఈ క్రమంలో గత నెల మార్చి 7 వ తారీకున తాయమ్మ పెన్షన్ తీసుకుంటున్న టువంటి సచివాలయానికి చరవాణిలో ఒక కాల్ వచ్చింది. నేను తాయమ్మ వాళ్ళ వరస కూతురిని అమ్మకు ఆరోగ్యం బాగాలేదు ప్రస్తుతం హాస్పిటల్ లో ఉన్నాము నడవలేని పరిస్థితిలో ఉన్నారు ,మాట్లాడలేరు .అమ్మకు సంబంధించిన పెన్షన్ ఆలూరు నియోజకవర్గం లోని మా ఊరు ముసనపల్లికి బదిలీ చేయండి అంటూ వాట్సప్ కాల్ లో రెండు మూడు రోజులు వెల్ఫేర్ కు సంప్రదించగా, ఉద్యోగి లింగన్న మానవతా దృక్పథంతో సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోకుండా సరేనన్నారు. ఇందుకు



**ఆలూరు ఎంపిడిఓ కార్యాలయాని కి చేరుకుని తనకు జరిగిన అన్యాయాన్ని తెలుపుతున్న తాయమ్మ.**

గాను ముసనపల్లి 11390479 సచివాలయంకి మార్చి నెల తొమ్మిదో తారీఖున బదిలీ చేయించుకున్నారు. కాగా ఈ తరుణంలో ఈనెల ఏప్రిల్ ఒకటో తారీఖున సామాజిక పెన్షన్ కార్యక్రమం రానే వచ్చింది. తాయమ్మ ఆదోని పట్టణంలో తన స్వగృహంలో పెన్షన్ కోసం మూడు రోజులు ఎదురు చూసిన పెన్షన్ ఇవ్వడానికి ఎవరూ రాకపోయేసరికి. సంబంధించిన సచివాలయానికి...

## పి జి ఆర్ ఎస్ ఉదయం 9:30 గంటలకే ప్రారంభం

**: ఎండల తీవ్రత దృష్ట్యా సమయ మార్పు**
**: జిల్లా, డివిజన్, మండల స్థాయిలో అమలు**

**కర్నూలు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఉదయం 9:30 గంటలకే ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ. సిరి వెల్లడించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఉదయం తొమ్మిదిన్నర గంటలకే ప్రారంభించి, ప్రజల నుండి వినతులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా ఈ మార్పును గమనించి, నిర్ణీత సమయానికి ముందుగానే హాజరై తమ సమస్యలను తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ రాష్ట్రం ట్రాన్స్పోర్ట్ మరియు బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నా రు. వారికి ఆలయ రాజ గోపురం వద్ద ఏఈవో వెంకటేశ్వరరావు, ప్రజా సంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలంకార ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం వల్లించగా, అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి అధికారులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామి అమ్మవార్ల చిత్రపటంను మంత్రికి బహుకరించారు.

## ఆసుపత్రిలో భాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోని తూడిచెర్ల గ్రామానికి చెందిన పలువురు వివిధ కారణాల చేత గాయాలపాలై కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న భాధితులైన కావలి వెంకటేశ్వర్లు, వాటర్ మ్యాన్ పుల్లయ్య, ఎస్. మధుకృష్ణ, ఎం. కృష్ణయ్య లను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదివారం పరామర్శించారు. బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గాయాలైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి రామకృష్ణ, పెద్ద లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గణాంకాల సేకరణ..జనగణన..!

- భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాది..
- అక్షాంశాలు, రేఖాంశాల వివరాలతో మ్యాప్‌లో నమోదు..
- చరవాణిలోనే సమగ్ర స్వీయ నమోదు..
- జనగణనకు అందరూ సహకరించాల్సిందే..

**"జనగణన అనేది గణాంకాల సేకరణతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది..ముఖ్యంగా భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలకు పునాదివేయనున్న ఈ జనగణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపట్టింది.. ఇందులో భాగంగా జనగణనకుసులువు మార్గంగా ప్రజలకు డిజిటల్ సెల్ఫ్ ఎన్యుమరేషన్(చరవాణి ద్వారా స్వీయ నమోదు ప్రక్రియ) సౌకర్యం కల్పించి, ఈ నెలఅనగా ఏప్రిల్ 30 వరకు ఆన్‌లైన్‌లోనే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సదుపాయం ఇచ్చింది..ఆ తరువాత మేనెల 1వ తేది నుండి 30 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలను ధృవీకరించనున్నారు..ఇందులో గృహ వివరాలు,కుటుంబ సభ్యుల సమాచారం వంటి కీలక డేటాను సేకరించే ఈ ప్రక్రియ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు, వనరులకేటాయింపులలో కీలక పాత్ర పోషించనుంది.. కావున ఈ జనగణనకు ప్రతి ఒక్కరు ఖచ్చితమైన సమాచారాన్ని అందించి పూర్తి వివరాలతో జనగణనకు పూర్తి సహకారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు"..**



**కోసిగి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విడిపోయి రాష్ట్ర విభజన జరిగిన అనంతరం మొదటి సారిగా సమగ్ర జనగణన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేడుతోంది..ఈ నేపథ్యంలో ఈ జనగణన కార్యాక్రమానికి మరింత ప్రాధాన్యత పెరిగిందని చెప్పవచ్చు..విభజన తరువాత ఏర్పడిన పరిపాలనా, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయా జిల్లాలకు అవసరమైన డేటాను సేకరించడం చాలా కీలకమని తెలుస్తోంది..ఈ జనగణన కేవలం గణాంకాల సేకరణ మాత్రమే కాకుండా, భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాధి అని ప్రభుత్వంభావిస్తోంది.. ఈ జనగణన ప్రక్రియ రెండు దశల్లో జరుగనుంది.. మొదటి దశలో ప్రస్తుతం ప్రారంభమైన ఇంటి జాబితా కార్యక్రమంలో ఇళ్లకు సంబందించిన వివరాలను సేకరిస్తారు.. ఇందులో భాగంగా ప్రజలు ఏప్రిల్ 30 వరకు ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంది..ఇది పూర్తి అయ్యాక మే 1వ తేది నుండి 30 వరకు ఎన్యుమరేటర్ అధికారులుఇంటింటికి వెళ్లి భౌతికంగా వివరాలను నమోదు చేస్తారు.. ఇలా డిజిటల్, ఫిజికల్ రెండు విధానాలను కలిపి సమగ్ర సమాచారాన్ని సేకరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది..ప్రస్తుతం జరుగుతున్న ఇంటి జాబితా(హౌస్ లిస్టింగ్) భవిష్యత్తుజనాభా గణనకు బేస్‌గా ఉపయోగపడుతుందని తెలుస్తోంది.
ఈ విధంగా పా ్లన్ చేయడం ద్వారా గణాంకాల ఖచ్చితత్వం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.. డిజిటల్ విప్లవం కొత్త పుంతలు తొక్కడంతో విప్లవాత్మక మార్పులకు అంకురార్పన జరుగుతోంది.. ప్రభుత్వాలు నిర్వహించేటటువంటి జనాబా గణన లేదా ఇతర రకాలైన సర్వేల్లో ప్రజలు ఎన్యుమరేటర్‌ల సాయంలేకుండా అధికారిక పోర్టల్ ద్వారానే తమ కుటుంబ వివరాలను నమోదు చేయడాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ అంటారు.. ఇది గోప్యతను కాపాడటమే కాకుండా, సమయాన్ని సైతం ఆదా చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పవచ్చు...

• వివరాలు 2లో

# అభివృద్ధికి.. జనగణన దోహదం

**- 5కే రన్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః**
దేశాభివృద్ధి జనగణన కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. ఆదివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు నుండి కలెక్టరేట్ వరకు 5కే రన్ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హాజరయి జెండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. కలెక్టరేట్ వద్ద విజేతలకు నగదు బహుమతుల అందజేశారు. పురుషుల విభాగంలో మనిష్ తొలి బహుమతి, గోవింద్ ద్వితీయ బహుమతి, వెంకటేష్, భరత్‌లు తృతీయ బహుమతులు సాధించారు. మహిళల విభాగంలో రేణుక తొలి బహుమతి, సోనాక్షి ద్వితీయ బహుమతి, రామలక్ష్మీ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు మొదట రూ.5 వేలు, రెండవ రూ.3 వేలు, మూడవ బహుమతి రూ.2 వేలు నగదు బహమతులు అందజేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్చందంగా ముందుకు వచ్చి స్వీయ జనగణనలో భాగంగా తమ వివరాలను అన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతిఒక్కరు పాల్గొంటే కష్టమైన దోషరహిత సమాచారం లభిస్తుందని తెలిపారు. జనగణన సిబ్బంది చరవాణి నంబర్ తప్ప ఇతర వివరాలు ఓటిపీలు అడగరని వేలిముద్రలు లేదా ఐరిష్ సేకరించరని స్పష్టం చేశారు. సందేహాల నివృత్తి కోసం 1855 టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించాలన్నారు.

**ఎన్యుమరేటర్లకు సహకరించాలి - కమిషనర్ః**
నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు మాట్లాడుతూ మే 1 నుండి ఇంటింటా జనగణన సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికే సిబ్బందికి రెండు విడతల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జనాభా లెక్కలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు దేశాభివృద్ధికి కీలకమన్నారు. ప్రజలు స్వయంగా వివరాలు నమోదుచేస్తే సమయం ఆదా అవుతుందని కష్టమైన సమాచారం లభిస్తుందన్నారు. ఎన్యుమరేటర్లకు ఇంటింటికి వచ్చినప్పుడు ఎస్ఈఐడి నంబరు చూపించాల న్నారు. ఈకార్యక్రమంలో డిఆర్వో చిరంజీవి, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, సెన్సస్ ఇంచార్జీ అధికారి ఎస్ ఇశ్రాయేలు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు డిన్‌డివో భూపతి తదితరులు పాల్గొన్నారు.

# బైకు గల్లంతు వార్త కథనానికి.. స్పందించిన సీఐ

**: అవెంజర్ బైక్ కేసులో సీఐ శ్రీరామ్ హామీ..**
**: రికవరీ లేదా నా జీతంలో రూ.80 వేలు నేను ఇస్తా..**

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**
ఆదోనిలో అవెంజర్ బైక్ (టీ స 08 ఎఫ్ బి5173)గల్లంతు కేసు కొత్త మలుపు తీసుకుంది. బాధితుడికి న్యాయం చేస్తామని హామీ ఇస్తూ గతంలో 1 టౌన్ లో విధులు నిర్వహించిన సీఐ శ్రీరామ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. వివరాలు: గతంలో ఆదోని 1 టౌన్ పరిధిలో అవెంజర్ బైక్ గల్లంతు కేసులో బాధితుడు పలుమార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ స్పష్టమైన ఫలితం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో సీఐ శ్రీరామ్ స్వయంగా



బాధితుడికి ఫోన్ చేసి, బైక్‌ను తప్పకుండా రికవరీ చేసి అప్పగిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే, ఏదైనా కారణాల వల్ల బైక్ రికవరీ కాలేకపోతే, బాధితుడు కోరిన రూ.80 వేల నష్టపరిహారం మొత్తాన్ని తన వ్యక్తిగ తంగా జీవితంలో చెల్లిస్తానని సీఐ శ్రీరామ్ చెప్పినట్లు తెలిసింది. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం స్థానికంగా చర్చకు దారి తీసాయి. పోలీసు అధికారి ఈ విధంగా వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవడం ఒకవైపు ప్రశంసలు అందుకుంటుండగా, మరోవైపు ఇది అధికార పరిధి దాటి చేసిన హామీనా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు విషయంలో ఇక పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి. శాంతిభద్రత లకు నిలయంగా ఉండాల్సిన పోలీస్ స్టేషన్‌లో వాహనం గల్లంతు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతుండగా, బండి ఎక్కడికి వెళ్లింది అన్న ప్రశ్నకు సమాధానం కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో కొత్త సందేహాలు వెలుగులోకి వస్తు న్నాయి. వాహనాన్ని ఎవరైనా దొంగ లించారా? లేకపోతే పోలీసులే విక్రయించారా? అనే కోణాల్లో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్టేషన్ భద్రత వ్యవస్థపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ ఘటన పై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని స్థాని కులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యత వహించాల్సిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# అర్ధరాత్రి.. బైక్ దొంగతనం..!

**: ఆర్ఎక్స్ 100 మాయం.. సీసీ కెమెరా లో దొంగ**

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**
ఆదోని పట్టణంలో బైక్ దొంగతనం కలకలం రేపింది. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ఘటన స్థానికులను ఆందోళనకు గురిచేసింది. ఆదోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌర నివాస్ ఎదురుగా ఉన్న సందులో ఏప్రిల్ 25వ తేదీ రాత్రి సుమారు 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌ను దొంగలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడి స్నేహితుడికి చెందిన యమహా ఆర్ఎక్స్ 100 (నంబర్: ఏపీ 21 బి 8700) ను గుర్తు తెలియని దొంగలు అప హరించారు. బైక్‌ను ఇంటి సమీపంలో పార్క్ చేసి ఉంచగా, అర్ధరాత్రి సమయంలో దొంగలు దానిని ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించక పోవడంతో బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమీప ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దొంగలను గుర్తించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.



# గణాంకాల సేకరణ..జనగణన..!

(మొదటి పేజీ తరువాయి ) : **నమోదు ప్రక్రియ ఇలా చేసుకోవచ్చు:** ముందుగా అధికారిక వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి సందర్శించాలి.. ఇక్కడ ఉన్న లాగిన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంను నమోదు చేసివెరిఫై చేయాలి..ఆ తరువాత యజమాని పేరు, ఫోన్ నెంబరు, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేస్తే ఫోన్‌కు ఆరు అంకెలసందేశం వస్తుంది.. వీటిని నమోదుచేసిన అనంతరం ప్రక్రియ అనేది ప్రారంభమవుతుంది.. శాటిలైట్ మ్యాప్ కనిపిస్తూనేమీ చిరునామా, పిన్‌కోడ్ నమోదు చేయమని అడుగుతుంది.. మీరిచ్చే సమాచారం ఆధారంగా అక్షాంశాలు, రేఖాంశాల వివరాలనుతీసుకుని ఆపై మీ ఇంటిని మ్యాప్‌లో నమోదు చేస్తుంది.. అనంతరం ప్రశ్నావళి అనేది మొదలవుతుంది.. మీ ఇల్లు మట్టితోనిర్మించారా..లేక సిమెంట్‌తో నిర్మితమైనదా..వీటి గోడల పరిస్థితి ఏ విధంగా ఉంది.. అదే విధంగా ప్రస్తుతం మీ ఇల్లు ఏ స్థితిలో ఉంది.. ఇలా దాదాపు 30 ప్రశ్నల వరకు సమాధానాలను ఇవ్వాల్సి ఉంటుంది.. అంతేకాకుండా కుటుంబ సభ్యుల పేర్లు, వయసు, వారి వారి విద్యార్హతలు ఇలా అన్ని నమోదు చేసుకుని సేవ్ చేసుకుంటూ వెళ్లినట్లయితే చివరకు ప్రివ్యూచూసుకుని సబ్మిట్ చేయమని అడుగుతుంది.. మళ్లీ మన వివరాలను వారికి చెప్పాల్సిన అవసరం ఏ మాత్రం ఉండదు..ఈ నెల 30 వరకు స్వీయ లెక్కింపునకు అవకాశం కల్పించినట్లు అధికారులు వెల్లడించగా, పోర్టల్‌లో తెలుగు సహా అన్నిప్రాంతీయ భాషల్లో వివరాలను నింపేటటువంటి సౌకర్యాలను కల్పించడం విశేషం.. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలన్నీ నమోదు చేసుకునే అవకాశం ఉండటం గమనార్హం.. **సమాచారాలు సక్రమంగా ఇవ్వాలి :-** మొదటి దశలో 33 ప్రశ్నలు ఉంటాయి.. ఇంటి ఫ్లోర్, గోడ, పైకప్పు వంటి వివరాలు, గృహస్థితి, గదుల సంఖ్య, కుటుంబ సభ్యులసంఖ్య, యజమాని వివరాలు, వాహనాలు, వసతులు తదితర వివరాలు తెలుసుకుంటారు.. ఈ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొంటున్నారు..వారి గుర్తింపు కార్డుతో పాటు జనగణన శాఖ జారీ చేసిన నియామక పత్రం తీసుకుని ఇళ్లకు వస్తారు.. తప్పుడు సమాచారమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలుపుతునా న్నరు.. ముఖ్యంగా ఆధార్‌లో ఏ చిరునామా ఉన్నాసరే ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో ఆ వివరాలు తీసుకుంటారు.. దీనికి ఆధార్ లింక్ లేదు.. ఆధార్ నంబరు కూడా తీసుకోరు.. ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ఇంటికి తాళం వేసి ఉన్నట్లయితే మే 30 లోపు మళ్లీ ఎప్పుడైనా వచ్చి వివరాలు నమోదు చేస్తారు.. **స్పష్టమైన డేటా సేకరణ :-** సరైన సమాచారాన్ని ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి స్పష్టమైన డేటా లభిస్తుంది.. దాని ఆధారంగా తీసుకునే నిర్ణయాలు ప్రజలకునేరుగా ఉపయోగపడుతాయి.. ఉదాహరణకు గృహ వసతి, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవసరాలను గుర్తించి సరైన విధంగా నిధులను కేటాయించవచ్చు.. ఇంకా ఒక ముఖ్య అంశం ఏమిటంటే ఈ జనగణన ద్వారా గ్రామీణ, పట్టణ, ప్రాంతాలమధ్య ఉన్న తేడాలను కూడా స్పష్టంగా గుర్తించవచ్చు.. ఏ ప్రాంతంలో ఏ సదుపాయం కొరవడిందో తెలుసుకుని చర్యలు తీసుకోవచ్చు.దీని ద్వారా సమాన అభివృద్ధి సాధ్యమవుతుంది.. డిజిటల్ విధానం ద్వారా స్వీయ నమోదు ప్రారంభించడం వల్ల ప్రజలకు కూడా సౌలభ్యం కలుగుతోంది.. ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే వివరాలను నమోదు చేయవచ్చు.. ఇదిసమయం ఆదా చేయడమే కాకుండా పారదర్శకతను కూడా పెంచుతుంది.. అదే సమయంలో భౌతికంగా అధికారులు వెళ్లి ధృవీకరణ చేయడం ద్వారా ఖచ్చితత్వం కూడా నిర్ధారించబడుతుంది.. ప్రతి కుటుంబం తమ వివరాలను సరిగ్గా నమోదు చేసి ఈ ప్రక్రియలో భాగస్వాములు అయితే రానున్న భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి ఇది బలమైన పునాది అవుతుంది.. అందుకే ఈ జనగణనను కేవలం ఒక ఫార్మాలిటిగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే అవకాశంగా భావించాల్సిన అవసరం ఉందని అధికారులుచెబుతున్నారు..

## ర్యాగింగ్‌కు..రక్షణ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఐడిని ఇతర టెక్నికల్ వివరాలను పోలీసుల ద్వారా బయటకు తీయించారు. ఒక పెద్ద నేరగాన్ని పట్టుకున్న స్థాయిలో ఫిర్యాదుదారుణి వివరాలను బయటకు తీశారు. అప్పటికి సదరు ఫిర్యాదుదారుడు తనను అధికారులు ఇబ్బంది పెడతారనే భయంతో తానే ఫిర్యాదు చేశానని చెప్పలేదు.. చివరకు అతను అంగీకరించాడు. తాను మెయిల్ పంపిన విషయం వాస్తవమేనని.. అయితే ఆకతాయితనంగా పంపలేదని.. తనకు అక్కడి పరిస్థితులు అలా అనిపిస్తున్నాయని వివరించాడు. అయితే ఈ వ్యవహారంలో అతనిపైనే కేసు పెడతామని.. ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ రాయకుండా చేస్తామని.. ఇతర రకాలుగా ఇబ్బంది పడతావని బెదిరించారు. అసలు బెదిరించాల్సిన అవసరం ఏముంది. ర్యాగింగ్ విషయంపై ఉన్న కంప్లైంట్ మేరకు విచారిస్తే సరిపోతుంది. కానీ విచారించకుండా ఫిర్యాదు చేసిన వ్యక్తిని మాత్రం విచారించి బెదిరించారు. చివరకు ర్యాగింగ్ జరగలేదని తెలిపారు. ఇక్కడే ఓ అయోమయం ఉంది. ఈ వ్యవహారంలో ఒక విద్యార్థి పై చర్యలు తీసుకున్నారు. తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. అతను కూడా ర్యాగింగ్ చేయలేదట.. మరో విద్యార్థిని బలవంతంగా మెడికల్ షాప్ కు వెళ్లి మందులు తెమ్మని చెప్పాడట. మరి మందులు తెమ్మంటే సస్పెండ్ చేయాలా... ఇక్కడ ర్యాగింగ్ జరిగిందని తేల్చి చెబుతూ సస్పెండ్ చేయవచ్చు. ర్యాగింగ్ జరగలేదు కానీ సస్పెండ్ చేయడమే అయోమయానికి తావిస్తుంది.

కర్నూలు మెడికల్ కాలేజ్ కళాశాలలో రెండు సంవత్సరాల క్రితం గర్ల్స్ హాస్టల్ లో సీనియర్లు జూనియర్ల మధ్య డైనింగ్ రూమ్ లో ర్యాగింగ్ నడిచినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అప్పుడు విచారించిన అధికారులు ర్యాగింగ్ జరగలేదని తేల్చారు. అయితే సీనియర్లకు జూనియర్లకు డైనింగ్ హాల్ సపరేట్ చేశారు. ఎందుకు ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో ర్యాగింగ్ భూతానికే తెలుసు. ఇక తర్వాత వినాయక చవితి సమయంలో ర్యాగింగ్ జరిగిందని ఫిర్యాదులు వచ్చాయి. అప్పుడు విచారించారు. కొందరిపై చర్యలు తీసుకున్నారు. కానీ జరగలేదని తేల్చి చెప్పారు. ఇందులో మతలబు ఏమిటో ర్యాగింగ్ రక్కసి చెప్పాలి. తాజాగా ర్యాగింగ్ జరిగిందన్నారు. విచారించి జరగలేదని తెలిపారు. కానీ మెడికల్ షాప్ కు వెళ్లి మందులు తెప్పించే విషయంలో ర్యాగింగ్ చేశారని... కాదు కాదు.. కొద్దిగా ఇబ్బంది పెట్టారని సమర్థించుకుంటున్నారు. సరే మరి సస్పెన్షన్లు ఎందుకు చేయాల్సి వచ్చింది. ఇక అదే హాస్టల్లో జూనియర్లకు సీనియర్లకు హాస్టల్ లో ఏర్పాట్లు వేరువేరుగా చేశారు. సీనియర్లు జూనియర్ల వైపు వెళ్ళకూడదు అని కండిషన్ పెట్టారు. ఎందుకు..? ఇలా ప్రశ్నిస్తూ పోతే ర్యాగింగ్ భూతం పక్కాగా ఉందని అర్థమవుతుంది. అధికారులు ఒక్కసారి బలమైన నిర్ణయంతో ర్యాగింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటే.. భవిష్యత్తులో ర్యాగింగ్ భూతం మళ్లీ వికృతాలు చేయదు. అలా కాకుండా ర్యాగింగ్ అని చెప్పిన ప్రతిసారి చర్యలు మాత్రం తీసుకుంటూనే.. ర్యాగింగ్ లేదని బుకాయించడం సరైన పద్ధతి కాదని.. మెడికల్ కళాశాల లో కొందరు అధ్యాపకులు విద్యార్థులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

తాజా సంఘటనలో కంప్లైంట్ ఇచ్చిన విద్యార్థి గతంలోనూ ర్యాగింగ్ జరిగిందని, ర్యాగింగ్ లో బాధితులు ఫిర్యాదు చేసేందుకు భయపడడంతో తన ఫిర్యాదు చేశానని.. తాజా సంఘటన కూడా తనకు ర్యాగింగ్ జరిగిందని అర్థమవుతుందని చెబుతున్నప్పటికీ.. అతనిని కాస్త మతిస్థిమితం లేని వ్యక్తిగా చిత్రీకరిస్తూ.. అతనికి అతని తల్లిదండ్రులకు ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇస్తూ ఇచ్చారు. ఇది ఎంతవరకు సమంజసమనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. కంప్లైంట్ చేసిన వ్యక్తి కొత్తగా వచ్చిన విద్యార్థి కాదు. అతను ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అతను కూడా జులాయి ఆకుతాయి అనటానికి లేదు. అతను ఈ మధ్యకాలంలో జిప్ మార్ లో స్టేట్ లెవెల్ ర్యాంకు పొందాడు. ఆ ర్యాంకు వలన కాలేజీకి కూడా మంచి గుర్తింపు వచ్చింది. ఏది ఏమైనా కర్నూలు మెడికల్ కళాశాలకు ఉన్న ప్రత్యేకత ర్యాగింగ్ కారణంగా చెడ్డపేరుగా మారుతుంది. కావున ఈ విషయంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## పెన్షన్.. టెన్షన్.. పరేషాన్..?

**(మొదటి పేజీ తరువాయి ) :** పెన్షన్ కోసం వెళ్లారు. మీకు ఆరోగ్యం బాగాలేదని మీ వరుస కూతురు అంటూ ఒకరు మాకు సంప్రదిస్తే గత నెలలో మీ పెన్షన్ మీ మునసపల్లి గ్రామానికి బదిలీ చేసామని చెప్పారు. నాకు కూతురు లేరు ఎవరూ లేరు సార్.? అసలు మాది మునసపల్లి గ్రామమే కాదు.? అంటూ తాయమ్మ చెప్పేసరికి , పట్టణ ఆ సచివాలయ ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు. తిరిగి ఆ నంబర్ కి సంప్రదించగా.స్పందన లేదు .? సరేనని మునసపల్లి సచివాలయం సంబంధించిన ద్వారా విషయం బయటకు లాగితే . ఆ సచివాలయంలోని విధులు నిర్వహించే కొందరు సెక్రటరీలు చేతివాటం కోసం ఇలా చేస్తున్నారని తెలిసింది.తాయమ్మ పెన్షన్ దృష్టిలో ఉంచుకుని బయపడకమ్మ నేను వచ్చే నెల లోపు నీ పెన్షన్ మళ్లీ నేనే ఇస్తానని లింగన్న తన జీతం లోనుంచి 4000 రూపాయలు ఆమెకు వ్యక్తిగతంగా ఇచ్చి . ఇక పెన్షన్ బదిలీ చేయాలని ఐదవ తారీకు నుండి సచివాలయ ఉద్యోగి విశ్వవిధాలుగా ప్రయత్నిస్తుంటే , తాయమ్మకు వేరే వాళ్ల దగ్గరనుంచి కబురు పంపించి 20,000 ఇస్తే బదిలీ చేస్తాం 30000 ఇస్తే బదిలీ చేస్తాము లేదంటే నీ పెన్షన్ మొత్తానికి తీసేస్తామని బెదిరించారని తాయమ్మ సచివాలయ ఉద్యోగికి తెలిపారు .విషయం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఈ నెల 16 వ తారీకున లింగన్న ముసానపల్లి గ్రామానికి చేరుకున్నారు. అక్కడికి వెళ్లి మాట్లాడుతుంటే సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ఊరందరు చూస్తుండగా సహ ఉద్యోగి అని చూడకుండా బెదిరించి , పెన్షన్ ఎవరు ఉన్నారో వారు రావాలి నువ్వెవరు ఇక్కడికి రావడానికనీ బయపెట్టి ,ఎక్కువ చేస్తే విధులు నిర్వహిస్తున్న ఆడవాళ్ళపై,అసభ్యంగా ప్రవర్తించి దౌర్జన్యం చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తేల్చి చెప్పేసరికి ఇక చేసేదేమిలేక వెనుదిరిగి, 18 వ తారీకున వడ్డెమాన్ తాయమ్మ ను పిలుచుకుని ఆలూరు మండల ఎంపిడిఓ మద్దిలేటి స్వామి దెగ్గరకు చేరుకుని విషయంపై ఫిర్యాదు పత్రం అందించారు.. వెంటనే మునసపల్లి గ్రామానికి చెంది నటువంటి సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ మాట్లాడితే, పెన్షన్ ఇవ్వడానికి వాళ్ళ ఇంటికి వెళ్ళాము మూడు రోజులుగా వాళ్ళ ఇల్లు తలుపులు మూసి ఉందంటూ ఆ అధికారికే పొంతన లేని సమాధానాలు చెప్పారు. సరే ఇక ఆ పెన్షన్ క్లస్టర్ మార్చి ఆదోని నుండి మునసపల్లికి విధులు నిర్వహించ డానికి వస్తున్న వేరేవాళ్లకు బదిలీచేయండి అని చెప్పినా,ఎందుకు బదిలీ చేయాలి మేము చేయము, ఒకటో తారీకు మళ్ళీ పెన్షన్ ఇస్తాము అని అధికారికే బుకాయించారు. అధికారి వారిపై చర్యలు తీసుకోకపోగా పెన్షన్ తీసుకునే తాయమ్మకు సర్ది చెప్పి తయమ్మను కన్నీళ్ళు తెప్పించి పంపారని తెలుస్తుంది. కాగా మరో మూడు రోజుల్లో మే నెల ఒకటవ తారీఖు పెన్షన్ తీసుకునే తాయమ్మకు మళ్ళీ మూడో వ్యక్తుల ద్వారా 20.30 ఇవ్వాలని డిమాండులతో భయపడుతున్నారని తెలుస్తుంది. ప్రస్తుతం తాయమ్మ తనకు పెన్షన్ ఎవరు ఇస్తారో ? అసలు ఇస్తారో లేదో ? తన పెన్షన్ ఉంటుందో లేదో అంటూ భయభ్రాంతులకు గురవుతున్నారు.ఏది ఏమైనా ఉద్యోగం చేతిలో ఉందని ప్రభుత్వం ఇచ్చే సామాజిక పెన్షన్ లతో ముసలివారిని ఇలా వేధించడం సరికాదని రెండు నెలలుగా ఈ విషయం తెలిసిన వారు ఆలూరు ఉద్యోగుల తీరుపై మండిపడు తున్నారు. మరికొందరు ఈ ఒక్క పెన్షన్ మాత్రమేనా ఇలాంటి పనులు ఇంకెన్ని చేశారో ? ఎంత మంది పెన్షన్ లు తీసుకునే ముసలి వాళ్ళతో డబ్బులు వసూలు చేశారో? ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని మునసపల్లి గ్రామ ప్రజలు సైతం చర్చించుకుంటున్నారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ,జిల్లా కలెక్టర్ ఈ విషయం పై తక్షణమే స్పందించి పెన్షన్ తీసుకునే బాధిత తాయమ్మకు అండగా నిలబడాలని కోరుకుందాం..?

## ఘనంగా శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు పట్టణంలోని మంత్రాలయం రోడ్‌లో ఉన్న సర్వమానవ సేవాశ్రమంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి 41వ ఆరాధన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సద్గురు శ్రీశ్రీశ్రీ రామకృష్ణ స్వాములవారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా షరాఫ్ బజార్‌కు చెందిన శిల్పి వడ్ల వీరేష్ ఆచారి, వడ్ల పల్లవి దంపతులు స్వామివారికి ప్రభావళి సమర్పించారు. అలాగే శ్రీ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సద్గురు శ్రీశ్రీశ్రీ రామకృష్ణ స్వాములు మాట్లాడుతూ, 52 ఆదివారాలు నియమంతో పూజలు చేస్తూ, ఓం హ్రీం క్లీం శ్రీం శివాయ బ్రహ్మణే నమహా మహామంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు జపిస్తే, ఏడాది లోపే కోరికలు నెరవేరుతాయని తెలిపారు. భక్తులు ప్రతి ఆదివారం పూజలు నిర్వహించాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సర్వమానవ సేవాశ్రమం ఆధ్వర్యంలో ప్రతి శనివారం కామెర్ల వ్యాధి తదితర సమస్యలకు ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గువ్వలదొడ్డి శ్రీనివాసులు, రవికుమార్ ఆచారి, ఉరుకుందు ఆచారి, సూర్యనారాయణ ఆచారి, వీరేష్ ఆచారి, బి.వి.ఆర్ నాయుడు, యల్లప్ప, చంద్రశేఖర్ ఆచారి, నాగరాజు ఆచారి, లక్ష్మీనరసయ్య ఆచారి, వీరభద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి శుద్ధమైన జలం ఎంతో ముఖ్యం..!

**ఆదోని, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ;**



ఆరోగ్యానికి తాగే శుద్ధమైనజలం ఎంతో ముఖ్యం, నేటి సమాజంలో ప్రతి ఒక్కరు మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుందని గుర్తుంచుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, యువ నాయకులు మారుతీ నాయుడు సూచించారు. ఆదివారం స్థానిక ఎస్కేడి కాలనీ 2వ రోడ్డులో నూతనంగా ప్యూర్ జల్ ఆల్క్ లైన్ వాటర్ బాటిల్ కేంద్రాన్ని నెట్టకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి యువ నాయకులు మారుతి నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ హనుమంతరావు, ఆదోని ప్రొప్రైటర్ మహేందర్ యాదవ్ లు మాట్లాడుతూ ప్యూరిజల్ ఆల్క్ లైన్ వాటర్ వల్ల అనేక ఆరోగ్య లాభాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కిడ్నీలో రాళ్లు ఉన్న వారికి ఈ వాటర్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొల్లిగి హోటల్ యాజమాన్యం రాజు, టిడిపి నాయకులు బుద్ధారెడ్డి, యువ నాయకులు వెంకటేష్ చౌదరి, మాజీ కౌన్సిలర్ భర్త బోయ వెంకటేష్,కృష్ణారెడ్డి, వెంకటేష్,సీనియర్ జర్నలిస్ట్ లు వీరేష్ నాయుడు, చిగిలి ఈరన్న,మండగిరి టిడిపి నాయకులు పరమేష్,నెట్టేకల్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

**: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బీటీ..**



**ఆదోని, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆలయ నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాంప్రసాద్, సభ్యుల ఆహ్వాన మేరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ బి టి నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్సీ బీటి నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీటీ టీం సభ్యులు నాగరాజ్ స్వామి, హుస్సేన్ బాషా, గోపి, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సమస్యలపై బాధ్యతాయుతంగా మాట్లాడాలి

**: సొసైటీ డైరెక్టర్ మగ్దుం భాష..**



**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఆదోని లో 50 వేల మంది మైనారిటీల సమస్యల పై నిజాయితీగా మాట్లాడితే కొందరికి అసౌకర్యం కలగడం సహజమేనని, అయితే ప్రజాప్రతినిధులు మరియు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు మరింత సమర్థంగా, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సొసైటీ డైరెక్టర్ మగ్దుం భాష పేర్కొన్నారు. బీమస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ఇన్‌చార్జి ముతవల్లి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఈ సూచనలు చేశారు. మైనారిటీల పేరుతో నిర్వహించే ప్రెస్ మీట్లు స్పష్టతతో ఉండాలని, సమస్యలపై కేంద్రీకృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యక్తిగత విమర్శలు లేదా అనవసర వ్యాఖ్యల కంటే, సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవస్థపై చర్చ జరగడం ముఖ్యమని పేర్కొన్నారు. జామియా మసీద్ వంటి సంస్థలు ఒక వ్యక్తి లేదా వర్గానికి చెందినవి కావని, వేలాది ముస్లిం మైనారిటీల విశ్వాసాన్ని ప్రతిబింబించే సామూహిక వ్యవస్థలని ఆయన స్పష్టం చేశారు. అలాంటి సంస్థలపై మాట్లాడేటప్పుడు మరింత జాగ్రత్త అవసరమని చెప్పారు. ఇటీవల కొందరు వ్యాఖ్యల్లో వ్యక్తిగత విషయాలను ప్రస్తావించడం సరైన పద్ధతి కాదని, ముఖ్యంగా కుటుంబ సభ్యులు లేదా వ్యక్తిగత జీవితంపై మాట్లాడటం తప్పని మగ్దుం భాష అభిప్రాయపడ్డారు. సమాజ అభివృద్ధి, విద్య, అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, మైనారిటీలలో ఉన్న చదువుకున్న మేధావులు, నాయకులు కలిసి వ్యవస్థను బలోపేతం చేయాలని, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం అవసరమని అన్నారు. మీడియా వేదికలను వినియోగించేటప్పుడు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

## మే 1న ఉరుసు మహోత్సవం..

**చాగలమర్రి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



మే 1న కట్టమీద దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మోలాలి, హనీఫ్, ఖలీల్, గౌస్ మొహిద్దిన్, మాబు షరీఫ్, లాలూ భాష, జమాల్ బాషా, రసూల్, మహబూబ్ హుస్సేన్, భావద్దీన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 న గంధం,2 తేదీ ఉరుసు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేద్యపు ఎద్దులచే బండలాగుడు పందెములు, ఒంటెద్దుల బండ పందెము, కూడా ఉంటాయన్నారు. మొదటి బహుమతి నుండి, 12 కన్సోలేషన్ బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ ఆన్సర్ భాష, కొలిమి హుస్సేన్ వలి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## కోళ్ల పందెం రాయుళ్ళు అరెస్టు



**ప్యాపిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ కొండల్లో కోళ్ల పందెం ఆడుతున్న పందెం రాయుళ్ళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఆయన మాట్లాడుతూ పోతుదొడ్డి గ్రామ కొండల్లో కోళ్ల పందెం జరుగుతున్నదని వచ్చిన సమాచారం మేరకు నిర్వహించినట్లు పేర్కొన్నారు.కోడిపందాలు ఆడుతున్న పోతుదొడ్డి గ్రామానికి చెందిన పెనుగొండ రవి కుమార్,మునుగుల రామాంజనేయులు,నాగప్ప, మటాకుల రామకృష్ణలను అరెస్టు చేశామని, పోతుదొడ్డి, కలచట్ల, మెట్టుపల్లి, గోసానిపల్లి, లక్ష్మీపల్లి గ్రామాలకు చెందిన సురేష్, రవి, నాగరాజు, రాము, డోను కు చెందిన ఎరుకలి నాగరాజు అనే వ్యక్తులు పరారైనట్లు వివరించారు. పందెం రాయుళ్ల నుండి మూడు కోళ్లు, ఆరు వేల రూపాయల నగదు, నాలుగు కోడి కత్తులు, ఎనిమిది బైకులు స్వాధీనం చేసుకొన్నట్లు పేర్కొన్నారు. పందెం రాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగార్జున తెలిపారు.

## శ్రీ బ్రహ్మంగారి 333వ ఆరాధనోత్సవాలు



**బనగానపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నడయాడి కాలజ్ఞానం రచించిన పవిత్ర పుణ్యస్థలమైన బనగానపల్లె పట్టణంలో శ్రీ బ్రహ్మంగారి 333వ ఆరాధనోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రతి సంవత్సరం వైశాఖ దశమి రోజున నిర్వహించే ఈ ఉత్సవాల్లో ఉదయం నుంచే స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు, ప్రత్యేక హోమాలు, మహా ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి కర్నూలు, నంద్యాల, ప్రకాశం, కడప జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానంలో ఉదయం 9 గంటలకు శ్రీ బ్రహ్మంగారి 333వ జీవ సమాధి జ్ఞాపిక పతాకాలకు ప్రధాన అర్చకుడు చిరంజీవి ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ పతాకాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి బ్రహ్మంగారు శివలింగ ప్రతిష్ట చేసిన ప్రథమ పీఠం (నేలమఠం) వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ పీఠాధిపతి శ్రీ శ్రీనివాసచారి, ప్రధాన అర్చకుడు చేతన్ విశ్వకర్మ ఆచారిలు పతాకవిష్కరణ చేసి ధ్వజస్తంభానికి పతాకాన్ని నిలబెట్టారు. శ్రీ బ్రహ్మంగారు కాలజ్ఞానం రచించినరవ్వలకొండ క్షేత్రంలో వెలసిన గుహల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వీరప్పయ్యస్వామి ఆలయంలో పీఠాధిపతులు శ్రీ జ్ఞానేశ్వరానంద స్వామి, శ్రీ జ్ఞానేశ్వరి మాత ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు, హోమాలు నిర్వహించబడ్డాయి. ఉత్సవాల్లో పాల్గొన్న వేలాది భక్తులకు రవ్వలకొండ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని అన్నదాన ట్రస్ట్ సభ్యులు ఎస్టీ నాగమునిరాజు, రాయల్ కూల్ డ్రింక్ సుబ్బారాయుడు, రాజారెడ్డి, వెంకటరామిరెడ్డి, సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే నేలమఠం ప్రధాన అర్చకుడు శ్రీనివాసచారి, శ్రీ కాశిరెడ్డినాయన, అచ్చమాంబ మఠం నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సేవ అందించారు. మొత్తంగా బ్రహ్మంగారి 333వ ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి. భారీ సంఖ్యలో భక్తుల రాకతో బనగానపల్లె ఆధ్యాత్మిక క్షేత్రంగా మారిపోయింది.

## శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏ ప్రిల్ 26, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## వైభవంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి



**హొళగుంద, ఏప్రిల్ 26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో ఆదివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఆర్యవైశ్యులు వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శులు సింగంశెట్టి కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం వేళలోనే సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై గణపతిపూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపనతో వేడుకలు కొనసాగాయి. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహనాలకు సరిపడ పెట్రోల్‌ను మాత్రమే వేయాలి



**గోనెగండ్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** వాహనాలకు సరిపడ పె ంట్రోల్.డీజిల్‌ను మాత్రమే వేయాలని తహశీల్దార్ రాజేశ్వరి పె ట్రోల్ బంక్ యాజమాన్యానికి సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని నయారా పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేశారు.బంక్‌లో పెట్రోల్,డీజిల్, ఎంత ఉందని అలాగే స్టాక్ రిజిష్టర్‌ను కూడా తనిఖీ చేశారు. పల్లెల నుంచి బ్లాక్‌లో అమ్మకాలు జరిపే ందుకు గాను అత్యవసరం అని అపద్దాలు చెప్పి క్యాన్‌లలో అయిల్ తీసుకువెళ్లి బ్లాక్‌లో అమ్మకాలు జరుపుతున్నారు. కావున అటివారిపై నిఘా ఉండాలని బంక్ యాజమాన్యంకు తహశీల్దార్ సూచించారు. అనంతరం ఆమె మాటా్లడుతూ క్యాన్‌లకు,బాటిళ్లకు పెట్రోల్, డీజిల్‌లను అమ్మకాలు జరపరాదని తహశీల్దార్ రాజేశ్వరి ఆదేశించారు.అలాగే గ్రామంలోని మిగతా పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. బంకులలో ఇప్పటి వరకు ఎంత డీజిల్, పెట్రోల్ స్టాక్ ఉన్నది తెలుసుకున్నారు.స్టాక్ ఉన్నంత వరకు అమ్మకాలు జరపాలని ఎట్టి పరిస్థితులలోను క్యాన్‌లకు అయిల్ వేయరాదని ఆదేశించారు. బంక్ యాజమానులు ఎవ్వరైనా అయిల్ స్టాక్ ఉన్నప్పటికి లేదని చెప్పితే వారి పెట్రోల్ బంక్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



**గోనెగండ్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం వాసవీమాత జయంతి వేడుకలను ఆర్యవైశులు ఘనంగా నిర్వహించారు. అంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీమాత చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, అభిషేకము, మహామంగళహారతి, కుంకుమ అర్చన, నిర్వహించారు, వాసవిమాత శాంతి, సద్గుణాలు, సేవా భావానికి ప్రతీకగ నిలిచిన అమ్మవారని ఆర్యవైశులు పేర్కొన్నారు. వాసవీమాత పవిత్ర జయంతి సందర్భంగా ఆర్యవైశ్యులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహేష్‌శర్మ వాసవీమాత జన్మవృత్తాంతము, ఆత్మార్పణకథను వివరించారు. ఆర్యవైశ్యమహిళలు పాల్గొన్నారు.

## ఎన్‌డీఏ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**దేవనకొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పల్లెదొడ్డి, కప్పట్రాళ్ల, దేవనకొండ గ్రామాల్లో జరిగిన వివాహ కార్యక్రమాలకు ఆమె హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా పరిశ్రమలు, ఐటీ రంగాన్ని వృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమయ్యిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రతి కార్యకర్త తెలియజేయాలన్నారు. ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు.

## చికాగో కార్మికుల స్ఫూర్తితో 140వ మే డేను జయప్రదం చేద్దాం



**ఆదోనిటౌన్ , ఏప్రిల్ 26, ప్రభాతవార్త;** చికాగో కార్మికుల స్ఫూర్తితో 140వ మే డేను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప, నరసన్న పిలుపునిచ్చారు. ఆదివారం ఆదోని పట్టణంలో ఐఎఫ్‌టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మైదానంలో 140వ మే డే సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకప్ప, నరసన్న మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానంతో రద్దు చేయబడిన 8 గంటల పని దినం తిరిగి అమలు చేసేంతవరకు మే డే ఉద్యమ స్ఫూర్తితో సమరశీల పోరాటాలను నిర్మించాలన్నారు. దేశంలోని కార్మికవర్గాన్ని 140 సంవత్సరాల క్రితం నాటి పరిస్థితులను నెట్టి వేసేందుకు తెచ్చిన నలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు నిరంతరం పోరాడాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి సంక్షేమ చట్టాలను మెజారిటీ కార్మికవర్గానికి ఈ కోడ్స్ అందకుండా చేస్తాయన్నారు. ఇప్పటికే యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా తరచూ పలు రాష్ట్రాల్లో పెద్దపెద్ద భారీ పారిశ్రామిక ప్రమాదాలు జరగడం పదుల సంఖ్యలో కార్మికులు చనిపోవడం చూస్తున్నామన్నారు. కోడ్స్ వల్ల వారికి భద్రత పట్ల ఎలాంటి జవాబుదారీతనం లేకుండా పోతుందన్నారు. ఫ్లోర్‌వేజ్ పేరుతో కార్మికుల జీతాలు దిగజారుతాయని, కావునా లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు నిరంతరం పోరాడాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి సంక్షేమ చట్టాలను మెజారిటీ కార్మికవర్గానికి ఈ కోడ్స్ అందకుండా చేస్తాయన్నారు.నాయకులు ప్రసాద్, అఖండ, పుల్లయ్య, బసవ, కార్మికలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు..



**వెల్దుర్తి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు స్థానిక అమ్మవారి శాలలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చీర సారెను బహుకరించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీరాములు, టి.సాయి ప్రసాద్, ఒంగోలు సాయి, సముద్రాల రవి, సురేష్, కిరణ్,కార్తీక్,శేషు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ... శ్రీ వాసవి మాత జయంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ నందు ఆదివారం అమ్మవారి ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆర్యవైశ్య సంఘం నాయకులు తిరువీధి సాయి ప్రసాద్,సముద్రాల సురేష్, సుధాకర్,ఏ కిరణ్, వేముల శేషు, చాటకొండ కార్తీక్, అమ్మవారి శాల శీను పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**వెల్దుర్తి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 199596వ బ్యాచ్ కు చెందిన పదోతరగతి పూర్వపు విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. నాడు చదువు చెప్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి సన్మానించి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆడపడుచులకు చీర, పసుపు,కుంకుమ అందించారు. తమ చదువుకున్న పాఠశాలకు రెండు కుర్చీలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేష ఫణి శర్మ, రఫిక్, జంబులన్న, సుబ్బయ్య,పాఠశాల సీనియర్ అసిస్టెంట్ అల్లా బకాష్, కార్యక్రమ నిర్వాహకులు రాజశేఖర్,నబిరసూల్,రమేష్, బడే సాహెబ్, మస్తాన్,మద్దిలేటి, స్వరూప, సుజాత, శారదా,రేణుక,త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనకు.. ప్రజలు ముందుకు రావాలి

: ఏప్రిల్ 30లోపు స్వీయ గనన పూర్తి చేయాలి
: సెన్సస్ అవగాహణ కోసం ఘనంగా 5కే రన్

నంద్యాల ,ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి : సెన్సస్ ప్రతి పౌరుని బాద్యత అనే సందేశాన్ని ప్రజల్లోవిస్తృతంగా చేరవేయడమే సెన్సస్ 5కే రన్ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమని జిల్లా కలెక్టరు రాజకుమారి పేర్కొన్నారు. సెన్సస్ ఔటరీచ్ కార్యక్రమంలో బాగంగ ఆదివారము నంద్యాల పట్టణంలో టెక్కె మార్కెట్ యార్డు వద్ద 5కిలోమీటర్ల రన్ ను కలెక్టరు ప్రారంబించారు. టెక్కె మార్టెక్ యార్డు నేండి గాందీ చౌక్ వరకు సాగిన ఈ రన్‌లో జిల్లా అదికారులు యువత విద్యార్థులు మహిళలు వివద వర్గాల ప్రజలు ఎద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా పరుగులు తీశారు.ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ సెన్సస్ ప్రి పౌరుని



బాద్యతఅని స్వీయ గననకు ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చేరవేయడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జనగణన ద్వారా దేశంలోని సామాజిక అర్థిక పరిస్థితులపై సమ్రగ అవగాహణ ఏర్పడి సరైన ప్రభుత్వ విదానాల రూపకల్పనకు ఇది బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా జనగణన 2027 కర్యాక్రమంలో బాగంగా చేపట్టిన స్వీయ గణణ సెల్ఫ్ ఇమునిరేషన్ ప్రక్రియపై ప్రజలు అవగాహణ పెంపొందించు కోవాలని కలెక్టరు కోరారు. ఏప్రిల్ 16నుండి ఏఫ్రిల్ 30వరకు ప్రజలు తమ కుటుంబ వివరాలను అన్‌లైన్‌లోనమోదు చేసుకునే అవకాశము ఉందని తెలిపారు. ఇందుకు ఎస్సి కెన్‌సుజిఓ ఇన్ వినియోగించి ఇంటి వివరాలు బౌగొళిక స్థానము (జియోలొకేషన్) నమోదు చేయాలని సూచించారు. ఈప్రక్రియలో ఎటువంటి ప్శతాలు సమర్పించాల్సిన అవరము లేదని కేవలము సరైన సమాచారము అందించడము ద్వారా నమోదు పూర్తవుతుందని వివరించారు. దేశ అబివృద్ధి లో ప్రతి పౌరుడు బాగస్వామి కావాలంటే ఖచ్చితమైన సమాచారాన్ని అందించడము అత్యంత అవసరమని అమె పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొరతను.. నివారించలేక పోతున్నాయి

: డీజిల్, పెట్రోల్ కొరతను అరికట్టండి
: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం
: బ్లాక్ లో అమ్మకాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
: కర్నూలు డిసిసి అధ్యక్షులు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త : గత వారం, పది రోజులుగా కర్నూలు జిల్లా, నియోజకవర్గాలు పత్తికొండ, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు టౌన్ లలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజా సరుకు రవాణా వాహనాలు ఎక్కడిక్కడ నిలిచి పోతున్నాయని పెట్రోల్, డీజిల్ కొరత వల్ల నిత్యవసర సరుకుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో భాగంగా ఆయన




మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రభుత్వం ఒకవైపు చెపుతుంటే దానికి భిన్నంగా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టడంతో ఒకటి, రెండు బంకులు ఓపెన్ చేయడం వల్ల ఆటోలు, వాహనదారులు క్యూ లైన్ ల ద్వారా గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని, ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం కొరతను ఎందుకు నివారించలేక పోతుందని ప్రశ్నించారు. ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా లేదని యుద్ధం పేరుతో ధరలు పెంచాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే పెట్రోల్ బంకులన్నీ తనిఖీ చేసి కృత్రిమ కొరత సష్టిస్తున్న బంకు యజమానులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని క్రాంతి నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం

– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: నగరశివారులోని గార్గేయపురం డంప్‌యార్డులో చేపడుతున్న బయోమైనింగ్ పనులు పూర్తి అయిన వెంటనే సమగ్ర ఘనవ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను అదేశించారు. ఆదివారం మున్సిపల్ ప్రజారోగ్యధికారులతో కలిసి ఆయన గార్గేయపురం డంప్‌యార్డులో బయోమైనింగ్ పనులను పరిశీలించారు. గార్గేయపురం డంప్‌యార్డులో 56 ఎకరాల్లో చేపడుతున్న బయోమైనింగ్ ప్రక్రియ వచ్చే నెలాఖరు నాటికి పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. 15 ఎకరాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, 8 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈప్రాజెక్టుల ఏర్పాటుకు ఇంకా అవసరమైన అదనపు భూమిని గుర్తించి కేటాయించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేశించారు. పెండింగ్‌లో ఉన్న 3.5 లక్షల టన్నుల చెత్త శుద్ధికరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, పబ్లిక్ హెల్త్ ఎంఈ గుర్రప్ప యాదవ్, డీసీపీ వెంకటరమణ, డీఈఈ పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సర్వేయర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//. మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

## ఆటో కార్మికుడు ఆచూకీ కనుగొనాలని పీఎస్‌లో ఫిర్యాదు



మద్దికెర, ఏప్రిల్ 26, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని మాల వీధికి చెందిన రంగస్వామి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తూ అకస్మాత్తుగా కనపడడం లేదని, ఆచూకీ కొనుగొనాలని తండ్రి చిన్న రంగన్న పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇద్దరు కుమారులు అని, మొదటి కుమారుడు రంగస్వామికి ఆరు సంవత్సరాల క్రితం ఎర్రకోటకు చెందిన మహేశ్వరితో వివాహం చేయడం జరిగిందని, ఈనెల 12వ తేదీ నుంచి తన కుమారుడు రంగస్వామి ఆచూకీ లభించడం లేదన్నారు. సమీప బంధువులు, స్నేహితులను సంప్రదించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదన్నారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎస్ఐ హరిత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అమ్మవారి జన్మదిన వేడుకల సందర్భంగా మజ్జిగ పంపిణీ

: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం

ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం పట్టణంలోని గౌడ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ముందుగా ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు సేగు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వేల మంది ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు ముందుగా ఆర్యవైశ్య సంఘం నాయకులు అందరూ కలిసి అమ్మవారి జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు తెల్లవారుజాము నుంచే పట్టణంలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని వేసవికాలంలో అధిక ఎండలు ఉండడంతో ప్రజలకు కావాల్సిన మోలిక సదుపాయాలు కల్పించేందుకు ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నాయకత్వం ముందుంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు భీమిశెట్టి కృష్ణమూర్తి బల్లాల రమేష్ ఆర్యవైశ్య నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ కొరత లేదు

: బంకు యజమాని మర్రి చక్రపాణి

డోన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త : డోన్ లో పెట్రోల్ కొరత లేదని కేవలము సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం మేరకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి రెండు లీటర్లు మూడు లీటర్లు అంటూ అధికంగా పెట్రోల్ వేయించుకొని వెళ్తున్నారని పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ యజమాని మర్రి చక్రపాణి అన్నారు ఆదివారం పెట్రోల్ బంకులో స్వయాన దగ్గర ఉండే ప్రతి ఒక్కరికి పెట్రోలు వేయించారు పెట్రోల్ కొరత ఉన్నదని పాత్రికేయుడు



అడుగిన ప్రశ్నకు ఆయన పై విధంగా సమాధానం చెప్పారు డీజిల్ కొరత ఉన్న మాట వాస్తవం అయినప్పటికీ పెట్రోల్ కొరత మాత్రం ఏమాత్రం లేదని తెలిపారు తప్పుడు సమాచారాలు మేరకు ప్రజలు రేట్లు పెరుగుతాయి అంటూ సమాచారాల వల్ల పెట్రోల్ బంకుల దగ్గర అధికమంది ఒకేసారి రావడంతో పెట్రోల్ కొరత ఉందని తెలుసుకుంటున్నారని అదేం లేదని యుద్ధాలు జరిగినప్పటికీ పెట్రోల్ డీజిల్ కొలతలు ఏం మాత్రం తగ్గలేదని తెలిపారు అదేవిధంగా ప్రతి బంకుకి యధావిధిగా వస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం మాకు కుమ్మడిగా వెళ్లి అధికంగా వేయించు కుంటున్నారు అందువల్ల పెట్రోల్ బంకులలో ఉన్న స్టాకు త్వరగా అయిపోవడం జరుగుతుందని తెలిపారు కావున ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని యధావిధిగా వేయించుకోవాలని తెలిపారు

# ఇంధన ఎద్దడిలో వాహనదారులకు ఊరటనిచ్చిన షర్ఫుద్దీన్

ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్తా : ష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ కొరత నెలకొని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన భారత్ పెట్రోలియం డీలర్ మోమిన్ షర్ఫుద్దీన్ ప్రజలకు అండగా నిలిచారు. పెట్రోల్ బంకుల వద్ద ఇంధనం అందుబాటులో లేక వాహనదారులు బారులు తీరుతున్న వేళ ఆత్మకూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాలు సమీప మండలాల ప్రజలకు కూడా డీజిల్ సరఫరా అందుబాటులో ఉంచి ఉపశమనం కలిగించారు. ముఖ్యంగా రైతులు ఆటో డ్రైవర్లు లారీ యజమానులు



చిన్న వ్యాపారులు తమ నిత్యావసర కార్యకలాపాలకు డీజిల్‌పై ఆధారపడుతుండటంతో ఈ కొరత తీవ్ర ప్రభావం చూపింది. అలాంటి పరిస్థితిలో ముందస్తు ప్రణాళికతో డీజిల్ నిల్వలు సిద్ధం చేసి ప్రజలకు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు వాహన దారులు మాట్లాడుతూ కష్టసమయంలో ప్రజల అవసరాలను గుర్తించి స్పందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు.భారత్ పెట్రోలియం డీలర్ షర్ఫుద్దీన్ చేసిన సహాయం వాహనదారులకు ఎంతో ఉపయోగపడిందని ఆయన నిజంగా ఆపద్బాంధవుడిగా నిలిచారని ప్రశంసించారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన వ్యాపారవేత్తలు సమాజానికి ఆదర్శమని అభిప్రాయం వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# గోనెగండ్లలో జనం,మూగజీవాలపై.. కుక్కల వీరంగం

– ఏప్రిల్ నెలలో ఇప ్పటి వరకు 96 మంది పై కుక్కల దాడి

గోనెగండ్ల,ఏప్రిల్,26,ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వీదుల్లో కుక్కలు వీరంగం చేస్తున్నాయి.జనంపై అలాగే మూగజీవాలపై కూడా దాడికి పాల్పడుతున్నాయి.గోనెగండ్ల,పిల్లిగుండ్ల,హెచ్ కైరవాడి గ్రామాలలోని ఐదు మంది పై దాడి చేశాయి.అందులో వీరేష్(గోనెగండ్ల), చిట్టమ్మ,(హెచ్ కైరవాడి),రంగమ్మ(పిల్లిగుండ్ల),రంగమ్మ(ఒంటెడుదిన్నె), లు గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్నారు.అలాగే బస్టాండ్ సమీపంలో ఉన్న ఆవు పై 10 కుక్కలు దాడి చేసి కాళ్లు,చెవులకు తీవ్రంగా రక్త స్రావం జరిగేవిధంగా గాయాపరిచాయి. అక్కడ ఉన్న జనం కుక్కలను తరిమివేసి ఆవును పశువుల వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యం చేయించారు. ఇటీవల మూగజీవాలపై కూడా కుక్కలు దాడి చేస్తున్నాయి.ఈఏడాది జనవరి,ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ 26 వతేది వరకు కుక్కకాటుకు గురై ఆసుపత్రిలో





చికిత్స చేయించాకున్నావారు 502 మంది కాగా 210 మంది గ్రామాలలో నాటు వైద్యం చేయించుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి లెక్కలు ఇవీ.మరి ప్రవేట్‌గా చికిత్స చేయించుకున్న వారు మరి ఎక్కువ గానే ఉంటారు.అయితే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి యందు కుక్కల వ్యాక్సిన్ ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. గుంపులుగుంపులు గా తిరుగుతు వీధుల్లో తిరిగే జనంపై దాడులు చేస్తూ తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయి.మండలంలోని గోనెగండ్ల, పుట్టపాశం,వేముగోడు,తిప్పనూరు,కున్నూరు,అలువాల ,కులుమాల, హెచ్ కైరవాడి గ్రామాలతో పాటు పలు గ్రామాలో కుక్కల ఆధిక సంఖ్యలో సంచరిస్తున్నాయి. జనసంచారం అదికంగా ఉన్న సెంటర్ దగ్గర చికెన్,మటన్ దుఖాణాల దగ్గర కుక్కల హంగామా అంతా ఇంతా కాదు.అటువైపు వెళ్లాలంటే పిల్లలు, వృద్దులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర ్పడింది. ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా.. జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి

: వర్షాకాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి
: పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ" 10 లక్షల నిధులతో సిసి రోడ్లు గ్రావెల్ పనులు
: పిల్లలు బడికి..పెద్దలు పనికి వీఆర్ఎస్పి ప్రాజెక్టు చైర్మన్ పోచ మల్లికార్జున రెడ్డి

ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల ను కార్పొరేట్ పాఠశాలల తరహాలో అభివృద్ధి చేయాలని ఆశయంతో కూటమి పాలకులు ప్రభుత్వ అధికారులు ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో వర్షాకాలంలో విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అధికారులతో విద్యా కమిటీ చైర్మన్ ల తో కలిసి పాఠశాలలకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నారు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మోలిక సదుపాయాలు కల్పించే విధంగా 100 మీటర్లకు పైగా 10 లక్షల నిధులతో నూతన సిసి రోడ్లు గ్రావెల్ పనులు చేపట్టి విద్యార్థుల చదువులకు అభివృద్ధికి బాటలు వేస్తున్నారు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు విద్యార్థిని విద్యార్థులు అత్యధికంగా పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యధిక మార్కులు గత సంవత్సరంలో సాధించారు వర్షాకాలంలో భారీ వర్షాలతో పాఠశాలలను ముంచేతిన వరద నీరును అరికట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందస్తుగా పనులు చేపట్టారు పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలంటూ వి ఆర్ ఎస్ పి ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జున్ రెడ్డి గ్రామీణ ప్రాంత పిల్లలకు విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల భవిష్యత్తు అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని అడ్డుకునేందుకు బురద చల్లే వ్యవహారాన్ని మానుకోండి... గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యార్థులకు పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వంలో జరిగే పాఠశాలల అభివృద్ధి పనులు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్న ఓర్వలేని గత పాలకుల నాయకులు అభివృద్ధి జరగలేదంటూ అధికారులకు తప్పుడు నివేదికలు అందిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారు విషయం ఆత్మకూరు మండలంలో చర్చ నియాంశంగా మారింది అధికారులు వైసీపీ నేతలకు పని





చేస్తున్నారా...!? లేక కూటమినేతలకు పని చేస్తున్నారా...!? అనే విషయం అంతుచిక్కడం లేదు ఏది ఏమైనప్పటికీ కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశయానికి పంచాయతీరాజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు తూట్లు పొడుస్తున్నారనే విషయం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది కూటమిపాలనలో అధికారులు పనిచేసే పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తారా..! లేక వైసిపి నేతలు చెప్పే మాటలు విని అభివృద్ధి కి ఆటంకం కల్పిస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం...!

# బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం..

: ప్రజల్లో చైతన్యం కలిగించిన కళారూప ప్రదర్శన
: ఆటపాటల ద్వారా బాల్యవివాహ నిషేధంపై అవగాహన

బనగానపల్లె ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పట్టణంలోని తెలుగు పేట కాలనీలో సిడిపిఒ నాగ సుంకమ్మ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శంబు ప్రసాద్ కళాబృందం, నంద్యాల వారు ఆటపాటల రూపంలో బాల్యవివాహ నిషేధ చట్టంపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. కళాబృందం ద్వారా బాల్యవివాహాల వల్ల చిన్నారులపై పడే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను వివరించారు. చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడం, విద్యను మధ్యలోనే ఆపివేయాల్సి రావడం, భవిష్యత్తు అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలను ప్రజలకు వివరించారు.బాలికలను బాల్యవివాహాలకు దూరంగా ఉంచి, వారికి ఉన్నత విద్యను అందించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు."చదువే భవిష్యత్తు, చదువుతోనే సాధికారత" అనే సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిడిపిఒ నాగ సుంకమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నిషేధించబడ్డాయని, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అవగాహన లోపం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రజల సహకారం



అవసరమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఆటపాటల రూపంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుని, బాల్యవివాహాల దుష్పరిణామాలపై గట్టి అవగాహన కల్పించింది. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్లు లక్ష్మీ శైలజ పద్మావతి మల్లేశ్వరి వరలక్ష్మి లింగమ్మ రవణమ్మ మహేశ్వరి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి బిజెపిలోకి.. 30 కుటుంబాలు చేరిక



ఆదోని ఏప్రిల్ 26 ప్రభాతవార్త : వైసిపి నుండి బిజెపి పార్టీలోకి 30 కుటుంబాలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా పీవీ పార్థసారధి సమక్షంలో పెద్ద తుంబలం మండలం బిజెపి మండల అధ్యక్షులు కురువ వేణుగోపాల్ అధ్యక్షత న ఆదోని మండలం హనవాలు గ్రామానికి చెందిన బిజెపి మండల నాయకులు ఆచారి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి వీరభద్ర స్వామి ,నారాయణ ,వెంకటేశు , నాగరాజు ,వెంకప్ప, ఆంజనేయ ,హుసేని ,రమేష్ , మల్లేష్ ,వీరేష్ ,ఈశ్వర్ ,బుజ్జి ,రేవన్న, రాలింగా ,బసప్ప ,గోపాల్ ,గోవిందు తదితర నాయకులతో పాటు దాదాపుగా 30 కుటుంబాలు ఈరోజు బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ ,రామకృష్ణ ,ఆచారి ,గోవిందు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఆర్ట్స్ కాలేజ్ నుండి మున్సిపల్ వరకు 5కె రాన్.




ఆదోని ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ నయూం అహ్మద్ ఆధ్వర్యంలో సెన్సార్ జనాభా స్వయ గణన కార్యక్రమంలో భాగంగా ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు స్వయ గణన పై అవగాహన కార్యక్రమం 5కెరన్ చేపట్టారు. ఇందులో భాగంగా 150 మంది ఆదోని మున్సిపల్ స్టాఫ్ మరియు సచివాలయ ఉద్యోగులు అందరూ కలిసి కార్యక్రమం నిర్వహించారు

## రామసుబ్బారెడ్డి మృతికి కాటసాని తిరుపాల్ రెడ్డి నివాళులు



బనగానపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని పెండేకంటి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎస్వీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి (63) గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ, రామసుబ్బారెడ్డి విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం స్థానికంగా తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదుల మురళీమోహన్ రెడ్డి, బండి చిన్న పుల్లారెడ్డి, మీరాపురం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం

బనగానపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కోసం బెంగళూరు వాస్తవ్యులు బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య కుటుంబ సభ్యులు రూ.1,00,000/ (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య, వారి ధర్మపత్ని కీ.శే. లక్ష్మీదేవి, కుమారుడు బొమ్మిశెట్టి పద్మాకర్, ధర్మపత్ని మాధవిలత కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి నిమిత్తం ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.